

ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన

నాంపల్లి: ప్రఖ్యాత నాట్య గురువు, కేంద్ర సంగీత నాటక అకాడమీ పురస్కార గ్రహీత పసుమర్తి రామ లింగశాస్త్రి శిష్యురాలు, రమేష్ స్వప్న కుమార్తె బి.నిత్యశ్రీ భరతనాట్య ఆరంగేట్రం ముగ్ధ మనోహ రంగా సాగింది. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవి ద్యాలయంలోని డాక్టర్ నందమూరి తారక రామా రావు కళా మందిరంలో ఆదివారం తన భరతనాట్య ఆరంగేట్రంను పుష్పాంజలి, గణపతిస్తుతితో ప్రారంభించి జతిస్వరం, శబ్దం, స్వరజతి, కీర్తన, తిల్లనా అంశాలను శృతి లయబద్ధంగా, చక్కటి హావభావాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా కాశవాణి హైదరాబాద్ కేంద్ర డైరెక్టర్ ఉదయశంకర్, తెలంగాణ రాష్ట్ర అకౌంటెంట్ జనరల్ ఆడిట్ పి.మాధవి, గురువులు స్వాతి సోమనాద్, బి.సుధీర్‌రావు కళాకారిణి నిత్యశ్రీని, గురువు రామలింగశాస్త్రిని ఘనంగా సత్కరించారు.

భద్రకాళి అమ్మవారికి పట్టు వస్త్రాల సమర్పణ

యాకుత్‌పురా: హరిబౌలీ అక్కన్న మాదన్న మహం కాళి ఆలయ 76 వార్షిక బోనాల ఉత్సవాల సందర్భం గా ఆదివారం ఆలయ కమిటీ తరఫున వరంగల్‌లోని భద్రకాళి అమ్మవారికి పట్టు వస్త్రాలు, 56 రకాల స్వీట్స్ సమర్పించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆలయనికి చేరుకున్న ఆలయ కమిటీ సభ్యులకు దేవాలయ ఈఓ భారతి ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ అధ్యక్షుడు జగన్మోహన్ పర్షద్, కార్యదర్శి దత్తత్రేయ, సభ్యులు సతీష్, ఎస్.పీ క్రాం


అమ్మవారికి పట్టు వస్త్రాలు తీసుకెళ్తున్న ఆలయ కమిటీ సభ్యులు

తి కుమార్, కృష్ణ, వినోద్, రమేష్, రాజు, గోపాల్, జోగేందర్ సింగ్, ముఖేష్ యాదవ్ పాల్గొన్నారు.

'మత్స్యకారులకు మంచి రోజులు వచ్చాయి'


మెట్టు సాయికుమార్‌ను సత్కరిస్తున్న తూంకుంట అరుణ్‌కుమార్ తదితరులు

అబిడ్స్: మత్స్యకారులకు చాలా సంవత్సరాల తర్వాత మంచిరోజులు వచ్చాయని తెలంగాణ రాష్ట్ర మత్స్యశాఖ చైర్మన్ మెట్టు సాయికుమార్ పేర్కొ న్నారు. మాజీ సీఎం కేసీఆర్ ప్రభుత్వ హయాంలో మత్స్యకారులు నానా అవస్థలకు గురయ్యారన్నారు. ఆదివారం మెట్టు సాయికుమార్‌ను తెలంగాణ రాష్ట్ర కురుమ యువజన సంఘం అధ్యక్షుడు తూంకుంట అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ..రా ష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం రావడంతోనే అన్ని వర్గాల ప్రజలతో పాటు మత్స్య కులస్తులందరూ ఎంతో సం తోషంగా ఉన్నారన్నారు. అన్ని ప్రాంతాల్లో మత్స్యకా రులను అన్ని విధాల సహకారాలు అందించి వారి సంక్షేమానికి కృషి చేస్తానన్నారు. అరుణ్‌కుమార్ మాట్లాడుతూ..కష్టించి పనిచేసే నాయకులకు కాం గ్రెస్ ప్రభుత్వ హయాంలో తగిన గుర్తింపు ఉంటుంద న్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సం క్షేమ పథకాలు అందరికీ అందించేందుకు కృషి చేస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మరాజు కృష్ణమూ ర్తి, నవీన్ ముదిరాజ్, ధన్‌రాజ్ యాదవ్ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలి

యాకుత్‌పురా: తలసీమియా వ్యాధితో బాధపడు తున్న చిన్నారులను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని భవానీనగర్ ఇన్‌స్పెక్టర్ బాల స్వామి సూచించారు. భవానీనగర్ పోలీసులు, తలసేమియా సిక్కిల్ సెల్ సొసైటీ సంయుక్తాధ్వ ర్యంలో ఆదివారం భవానీనగర్ చాచాగ్యారేజీలో ఉచిత రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరం లో స్టేషన్ పోలీసులతో పాటు స్థానిక యువకులు పాల్గొని 52 యూనిట్ల రక్తాని దానం చేశారు. రక్త దానం చేసిన వారికి ఇన్‌స్పెక్టర్ ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు


శిబిరాన్ని ప్రారంభించిన ఇన్‌స్పెక్టర్ బాలస్వామి

తూ.. ప్రజలు తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో భవానీనగర్ ఎస్సై లక్ష్మి, కానిస్టేబుళ్లు భాస్కర్, రవికుమార్, తల సీమియా సిక్కిల్ సెల్ సొసైటీ సంయుక్తా కార్యదర్శి మీర్ అలీం బేగ్, డాక్టర్, జలీల్, స్టాఫ్‌నర్సు మారాత పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ హయాంలోనే గోషామహల్ అభివృద్ధి

అబిడ్స్: బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలోనే గోషామహల్ నియోజకవర్గం నలుమూలలా కోట్లాది రూపాయాల అభివృద్ధి పనులు చేశామని మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే తలసాని శ్రీని వాస్ యాదవ్ పేర్కొన్నారు. గోషామహల్ నియోజకవర్గం


తలసానిని కలిసిన ఆనంద్‌కుమార్ గౌడ్

బీఆర్‌ఎస్ నాయకుడు ఎం.ఆనంద్‌కుమార్ గౌడ్ ఆదివారం తలసానిని కలిసి గోషామహల్ నియోజ కవర్గం పరిస్థితులను వివరించారు. ఈ సందర్భం గా తలసాని మాట్లాడుతూ.. గోషామహల్ నియో జకవర్గంలో కోట్లాది రూపాయాలతో బేగంబజార్ ఫిష్‌మార్కెట్, హిందీనగర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్, చుడిబజార్ సేవక్ మండలి కమ్యూనిటీ హాల్ నిర్మాణం, పలు ప్రాంతాల్లో బస్తీ దవాఖానాలు లాంటి కోట్లాది రూపాయాల అభివృద్ధి పనులు చేశామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు గడుస్తున్నా ఏ ఒక్క అభివృద్ధి పనులు జరగలేదన్నారు. ఆనంద్‌కుమార్ గౌడ్ మాట్లాడు తూ..గోషామహల్ నియోజకవర్గాన్ని అన్ని రం గాల్లో అభివృద్ధి చేసిన ఘనత మాజీ మంత్రి తలసా నికే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ

అఫ్జల్‌గంజ్: తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ ఉద్యోగుల సమస్యలతో పాటు నిరుద్యో గుల సమస్యలపై రాజీ లేని పోరాటం కొనసాగిస్తానని తెలంగాణ రాష్ట్ర గ్రంథా లయ పరిషత్ నూతన చైర్మన్‌గా నియ మితులైన డాక్టర్ రియాజ్ అన్నారు. ఆది వారం అఫ్జల్‌గంజ్‌లోని రాష్ట్ర కేంద్ర గ్రంథా లయంలో పలువులు ఎమ్మెల్యేలు, ఎమ్మె ల్సీలు, పౌర గ్రంథాలయ శాఖ ఉన్నతాధికారుల సమక్షంలో ఆయన పదవీ బాధ్యతలు స్వీకరిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..వివిధ పోటీ పరీక్షలకు హాజరైయ్యే నిరుద్యోగ అభ్యర్థులకు అవ సరమయ్యే స్టడీ మెటీరియల్‌ను అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరా జు, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావు తదితరులు ఆయనను


ప్రమాణ స్వీకారం చేస్తున్న డాక్టర్ రియాజ్

మర్యాదపూర్వకంగా కలిసి చాంబర్‌లో కూర్చొబె ట్టారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు భారీ ఎత్తున చేసిన సాంస్కృ తిక కార్యక్రమాలు ఆకర్షించాయి. తెలంగాణ నిరు ద్యోగులు గ్రంథాలయాన్ని ముట్టడిస్తారనే ముం దస్తు సమాచారంతో అఫ్జల్‌గంజ్ పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

భక్తిశ్రద్ధలతో సబ్జీ మండి బోనాలు

గోల్కొండ: సబ్జీ మండి గంగపుత్ర సం ఘం ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాలు భారీ ఎత్తున జరిగాయి. ఆదివారం సబ్జీ మండి గంగపుత్ర సంఘం వారు గోల్కొం డ కోటలో కొలువుదీరిన జగదాంబిక మహంకాళి అమ్మవారికి 50వ బోనం వార్షిక బోనాల సమర్పణ కార్యక్రమం నిర్వహించారు. గంగపుత్ర సంఘం అధ్య క్షుడు విజయ్‌కిషోర్ ఆధ్వర్యంలో సబ్జీ మండి గంగపుత్ర సంఘం నుంచి ఊరేగిం పుగా గోల్కొండ అమ్మవార్ల వద్దకు బయలుదేరారు. ఊరేగింపులో జానపద కళాకారుల విన్యాసాలు ఎం తగానో ఆకట్టుకున్నాయి. సంఘం అధ్యక్షుడు విజ య్‌కిషోర్ మాట్లాడుతూ.. 50 ఏళ్లుగా గోల్కొండ అమ్మవార్లకు బోనాలు సమర్పిస్తున్నామన్నారు. ఈ ఊరేగింపు న్యూ గంగానగర్‌లోని కనకదుర్గ ఆలయం


తొట్టెల ఊరేగింపులో ఎమ్మెల్యేలు కాటెపల్లి వెంకటరమణ తదితరులు

నుంచి ప్రారంభమవుతుందని ఆయన తెలిపారు. ఈ తొట్టెల ఊరేగింపులో ఎమ్మెల్యేలు కాటిపల్లి వెంకటర మణారెడ్డి, ముఠా గోపాల్, బీజేవైఎం రాష్ట్ర అధ్య క్షుడు సెరెళ్ల మహేందర్ గంగపుత్ర, ప్రధాన కార్య దర్శి ఏ.వేణుబాబు, గుడుమని చంద్రకాంత్, మాతా మహంకాళి ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బోనం.. వైభవం

భక్తిశ్రద్ధలతో కోటలో మూడో బోనం పూజలు
ఆకట్టుకున్న శివసత్తులు, పోతరాజుల విన్యాసాలు
పోలీసుల భారీ బందోబస్తు


మహంకాళి ఆలయం వద్ద..


అమ్మవారి దర్శనానికి పోటెత్తిన భక్తులు

గోల్కొండ: గోల్కొండ అమ్మవార్ల మూడో బోనం పూజకు రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు తరలివ చ్చారు. గోల్కొండ కోటతో పాటు కోట పరిసరాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. కోటలో భక్తులతో నిండిన గోల్కొండ కోటలో ఒక అంగులం జాగా కూడా ఖాళీ లేకుండాపోయింది. ముందు జాగ్రత్తగా అధికారులు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు రాకుం డా చూశారు. కోట చోటా బజార్ నుంచి తొట్టెల ఊరే గింపులో శివసత్తులు, పోతరాజుల విన్యాసలు ఎం తగానో ఆకట్టుకున్నాయి. తొట్టెల ఊరేగింపులకు స్థానికులు సైతం స్వాగతం పలికారు. మహిళా గంజ్, లంగర్‌హౌస్, చార్మినార్, చాంద్రాయణగుట్ట, కార్వాన్ సబ్జీ మండి తదితర ప్రాంతాల నుంచి ఆలయాల నిర్వాహకులు అందంగా అలంకరించిన తొట్టెలను గోల్కొండ అమ్మవారికి సమర్పించారు. నగర అదనపు పోలీసు కమిషనర్ విక్రమ్‌సింగ్ మాన్ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.

అందరు సుభిక్షంగా ఉండాలి..

లంగర్‌హౌస్: అమ్మవారి ఆశీస్సులు అందరికీ కలిగి అందరు సుభిక్షంగా ఉండాలని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి అన్నారు. లంగర్‌హౌ స్‌లో గోల్కొండ బోనాల సామూహిక తొట్టెల ఊరే గింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆయన వివిధ స్వాగత వేదికల వద్దకు వెళ్లి బోనాలు, తొట్టెలకు పూజలు నిర్వహించారు. గోల్కొండ జగదాంబిక బోనాల ఉత్సవ కమిటీ చైర్మన్ కాంత అరవింద్ ఆధ్వర్యంలో మార్కెట్ రోడ్డులో ఆయన స్వగృహం వద్ద ఏర్పాటు చేసిన స్వాగత వేదిక వద్ద అతని తండ్రి కాంత నర్సింగ్‌రావు ఆధ్వర్యంలో ప్రముఖులు పూజలు నిర్వహించారు. బుజిలీ మహంకాళి ఆలయం లో చైర్మన్ బోగి పరమేష్‌కు మార్ ఆధ్వర్యంలో వివిధ జిల్లాల నుంచి వచ్చిన వారు పూజలు నిర్వహించి ఊరేగిం పులు ప్రారంభించారు. ఈ సామూహిక ఊరేగింపులో ఆలయ ఉత్సవ కమిటీ ఇన్‌చా ర్జి చంటిబాబు, మాజీ కార్పొరే టర్ ఉదయ్‌కుమార్, కాంత సచిన్ పాల్గొని పూజలు నిర్వహించారు.


లంగర్‌హౌస్ ఊరేగింపులో కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డితో ఉదయ్‌కుమార్


కోటపై అమ్మవారి పూజల్లో చైర్మన్ కాంత అరవింద్, చంటిబాబు

ఎంపీ మల్లు రవికి సన్మానం

అబిడ్స్: కాంగ్రెస్ ఎంపీ డాక్టర్ మల్లు రవిని టీపీసీసీ నాయకుడు, సికిం ద్రాబాద్ పార్లమెం ట్ కాంటెస్టెడ్ అభ్యర్థి మురళీకృ ష్ణ ఘనంగా సన్మానించారు. ఆదివారం ఆయన మల్లురవిని సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, శేఖర్, ఆం జనేయులు, ఏసుపాదం, వెంకటేష్ గౌడ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



బోనాలను విజయవంతం చేసిన వారందరికీ ధన్యవాదాలు



చార్మినార్: విజయవాడలో ఆదివారం నిర్వహిం చిన బోనాల జాతర ఉత్సవాలకు సహకరించిన వారందరికీ ధన్యవాదాలు అని భాగ్యనగర్ మహంకాళి జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటీ చైర్మన్ గాజుల అంజయ్య తెలిపారు. ఉమ్మడి ఆలయాల ఊరేగిం పు కమిటీలోని ప్రతినిధుల బృందంతో పాటు వివిధ ఆలయాలకు చెందిన ప్రతినిధులు, కళాకా రులు, భక్తులు, పోతరాజులు, పలువురు అధి కార, అనధికార ప్రముఖులందరికీ ఊరేగింపు కమిటీ తరఫున ధన్యవాదాలు అన్నారు. అందరి సహాయ సహకారాలతో విజయవాడలో ఆషాఢ మాసం బోనాల జాతర ఉత్సవాలను వైభవంగా నిర్వహించడానికి వీలు పడిందన్నారు. విజయ వాడ దుర్గ గుడి ఈఓ కేఎస్ రామారావుతో పాటు ఇతర అధికారులు అందరికీ కమిటీ తరఫున మరోసారి ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. ఇదే విధంగా వచ్చే ఏడాది కూడా కనక దుర్గమ్మ దేవ స్థానం అధికారులందరూ సహకరించి విజయవం తం చేయాలని కోరుతున్నాం.

ఎట్టకేలకు పాతబస్తీకి చేరుకున్న 'రూపవతి'

చార్మినార్: మొహర్రం సంతాప దినాలతో పాటు బోనాల జాతర ఉత్సవాల సామూ హిక ఊరేగింపులో వినియోగించే ఏనుగు (రూపవతి) ఎట్టకేలకు పాతబస్తీకి చేరుకుం ది. కర్ణాటకకు చెందిన రూపవతి అనే ఏనుగు రావడంతో ప్రస్తుతం కూడా కార్యాలయ ప్రాంగణంలో ఉంచారు. మొహర్రం సంతాప దినాల సందర్భంగా నిర్వహించే పదో మొహర్రం సామూహిక ఊరేగింపునకు ఏను గును వినియోగించడం ఆనవాయితీగా వస్తోంది. మొహర్రం ఊరేగింపు అనంతరం నిర్వహించే బోనాల జాతర సామూహిక ఊరేగింపులో కూడా వినియోగిస్తారు. ఈనెల 17వ తేదీన పాతబస్తీ వీధుల్లో నిర్వహించే మొహర్రం సామూహిక ఊరేగింపు కోసం ఇప్పటికే నగరానికి చేరుకుని రిహార్సల్ సైతం నిర్వహించాల్సి ఉండేది. అయితే కర్ణాటక నుంచి తీసుకురావడానికి అన్ని ఏర్పాట్లు చేసినప్పటికీ రూపవతి అనారోగ్యంగా ఉంద ని, దీనిని సామూహిక ఊరేగింపులో విని యోగించరాదని ఫిర్యాదులు అందడంతో కర్ణాటక డీఎఫ్ఓ అభ్యంతరం తెలిపారు. సం బంధిత పశువైద్యుల వైద్య పరీక్షల అనం తరం రూపవతి ఆరోగ్యంగా ఉందని సర్టిఫి కెట్ జారీ చేయడంతో కర్ణాటక నుంచి రూపవతి నగరానికి చేరుకుంది. సంబంధిత పశువైద్యుల వైద్య పరీక్షల అనంతరం రూపవతి ఆరోగ్యంగా ఉందని సర్టిఫికెట్ జారీ చేయడంతో కర్ణాటక నుంచి రూపవతి



నగరానికి చేరుకుంది. అయితే మొహర్రం సంతాప దినాలు ప్రారంభమై ఐదో మొహర్రం నాడు పాతబస్తీ ప్రధాన వీధుల్లో రిహార్సల్స్ నిర్వహించాల్సి ఉంది. ఏనుగు రావడం ఆలస్యం కావడంతో సోమవారం మధ్యాహ్నం ఒంటిగంటకు రిహార్సల్స్ నిర్వహించనున్నారు. దక్షిణ మండలం డీసీపీ స్నేహా మెహ్రా, అదనపు డీసీపీ షేక్ జహం గీర్, మీర్‌చౌక్ ఏసీపీ వెంకటేశ్వరరావు తదిత రులు పాల్గొన్నారు. ఇప్పటికే మొహర్రం ఊరే గింపు రూట్లను నగర పోలీస్ కమిషనర్ కొత్త కోట శ్రీనివాసరెడ్డితో పాటు విద్యుత్ అధికా రుల బృందం పరిశీలించింది.

మోదీతో పాటు మంత్రులకు ధన్యవాదాలు

మొహర్రం సంతాప దినాల్లో భాగంగా నిర్వ హించే పదో మొహర్రం సామూహిక ఊరేగిం పునకు ఏనుగును తెప్పించడంలో కీలక పాత్ర పోషించిన దేశ ప్రధాని నరేంద్ర మోదీతో పాటు మంత్రులు జి.కిషన్ రెడ్డి తదితరులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని బీజేపీ రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ తెలిపారు.

'దర్బార్ మైసమ్మ బోనాలు ఘనంగా నిర్వహిస్తాం'

గోల్కొండ: కార్వాన్ దర్బార్ మైసమ్మ బోనా లను ఘనంగా నిర్వహిస్తామని ఆలయ ట్రస్ట్ కమిటీ చైర్మన్ ఠాకూర్ అమర్‌సింగ్ అన్నారు. ఆదివారం ఆలయ ప్రాంగణంలో ఈ ఏడాది బోనాల నిర్వహణపై ట్రస్ట్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నగరానికి తలమానికంగా ఉండే విధంగా బోనాల నిర్వహణకు ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. భక్తు లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూస్తామన్నారు. బోనాల నిర్వహణ ఏర్పా ట్లపై స్థానిక పోలీసులతో పాటు ట్రాఫిక్ పోలీసులను కూడా బోనాల నిర్వహణకు సహకరించాల్సిందిగా కోరుతామన్నారు. కేం


ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యుల సమావేశం

ద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి బోనాలకు ప్రత్యేకం గా రానున్నారని ఆయన అన్నారు. ఈ కార్య క్రమంలో ఆలయ కమిటీ సభ్యుడు, బీజేపీ గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షుడు జి.సు నీల్‌యాదవ్ తదితరులున్నారు.

వాణిజ్య పన్నుల శాఖలో బదిలీల రగడ?

అబిడ్స్: వాణిజ్య పన్నుల శాఖలో బదిలీల రగడ కొనసాగుతుంది. ఇటీవల డ్రైవర్ల ఆందోళన లతో అట్టుడికిన తెలంగాణ రాష్ట్ర వాణిజ్య పన్నుల ప్రధాన కార్యాలయం గత మూడు రోజులుగా బదిలీల అంశంపై ఉద్యోగులు, అధి కారులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. 18 నెల లుగా డ్రైవర్లకు బీఆర్‌ఎస్, కాంగ్రెస్ ప్రభు త్వాలు జీతాలు ఇవ్వకపోవడంతో వారం రోజుల క్రితం వందలాది మంది డ్రైవర్లు ఆం దోళనకు దిగారు. దీంతో సగం వరకు డ్రైవర్ల జీతాలను వాణిజ్య పన్నుల శాఖ జారీ చేసింది. కాగా రెండు మూడు రోజులుగా బదిలీలు జరు గుతాయని పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతుం ది. ఏసీటీఓ, డీసీటీఓ, సీటీఓలతో పాటు ఉద్యో గులు, అధికారులు, సిబ్బంది లోలోనా ఆం దోళన పడుతు కాలం గడుపుతున్నారు. జీఓ 317 ఏర్పాటు అయినా ఇంతవరకు ఉద్యోగు లకు సంబంధించిన సమస్యలు పూర్తికాలేదు.

పది నెలలకే బదిలీలు ఎలా?

గత సంవత్సరం బీఆర్‌ఎస్ ప్రభుత్వం వాణిజ్య పన్నుల శాఖలో ఎన్నడూ లేని విధంగా కింది స్థాయి నుంచి పై స్థాయి వరకు బదిలీలు చేప ట్టింది. బదిలీలు జరిగి సరిగ్గా పది నెలలు కాక పోయినా తిరిగి ఎలా బదిలీలు చేస్తారని అధికారులు, సిబ్బంది ప్రశ్నిస్తున్నారు. జీఓ ఎంఎస్ నెంబర్:317 ప్రకారం.. బదిలీలు చేసి నచో ఉద్యోగులను, అధికారులను, సిబ్బందిని కనీసం మూడేళ్ల సర్వీస్ పూర్తయితేనే బదిలీలు



వాణిజ్య పన్నుల శాఖ ప్రధాన కార్యాలయం

చేయాలని నిబంధన ఉంది. జోనల్ వ్యవస్థ ఏర్పడినా ఇంత వరకు సర్వీస్ రూల్స్ మాత్రం ఖరారు కాలేదు. సర్వీస్ రూల్స్ లేకుండా బదిలీలు ఎలా చేస్తారని పలువురు వాణిజ్య పన్నుల శాఖ ఉన్నతాధికారులను ప్రశ్ని స్తున్నారు. జోనల్ వ్యవస్థ తర్వాత తుది సీనియార్టీ జాబితా సిద్ధం కాకపోవడంతో తాత్కాలిత జాబితాలో బదిలీలు చేయడం దారుణమన్నారు. గత సంవత్సరం దాదాపు 100 శాతం ఏసీటీఓ క్యాడర్లకు బదిలీలు చేసిన ప్పటికి తిరిగి ఎలా వేస్తారని పలు డివిజన్లలోని అధికారులు ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు.

రెవెన్యూ వసూళ్లపై ప్రభావం..

సర్కిల్ కార్యాలయాల పరిధిల్లో వాణిజ్య పన్ను ల శాఖ (జీఎస్‌టీ) రెవెన్యూ వసూళ్లపై తీవ్రంగా బదిలీల ప్రభావం పడనుంది. 3 నుంచి 5 సంవ త్సరాలు అధికారులు కానీ, సిబ్బంది కానీ ఒకే

బదిలీల ప్రక్రియ నిలిపివేయండి..

వాణిజ్య పన్నుల శాఖలో బదిలీల ప్రక్రియను నిలిపి వేయాలని పలువురు అధికారులు, సిబ్బంది కోరుతున్నారు. తమ సమస్యలను పరిష్కరించిన తర్వాతనే బదిలీల ప్రక్రియ చేపట్టాలంటున్నారు. పెండింగ్‌లో ఉన్న పదోన్నతులు, ఇతర దీర్ఘకాల సమస్యలన్ని ముందుగా పరిష్కరించిన తర్వాత బదిలీల ప్రక్రియ చేపట్టాలంటున్నారు. కనీసం రెండు నుంచి మూడు సంవత్సరాలు సర్వీసు పూర్త యిన తర్వాతనే బదిలీల ప్రక్రియ చేపట్టాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. అధికా రులు, సిబ్బంది మనోవేదనకు గురై పనులు ఎలా చేస్తారని ప్రశ్నిస్తున్నారు. ఇకనైనా వాణిజ్య పన్నుల శాఖ ఉన్నతాధికారులు బదిలీల ప్రక్రియను నిలిపివేసి ముందుగా రెవెన్యూ వసూళ్లు, ఉద్యోగులు, అధికారులు, సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని పలు వురు డిమాండ్ చేస్తున్నారు.

ప్రాంతంలో పనిచేస్తే రెవెన్యూ వసూళ్లు పెద్ద ఎత్తున జరుగుతాయి. అప్పుడే ప్రభుత్వానికి ఆదాయం పెరుగుతుంది. వాణిజ్య పన్నుల శాఖ లో పదోన్నతులు కొన్ని సంవత్సరాలుగా పెం డింగ్‌లో ఉన్నాయి. ప్రభుత్వానికి ఇలా పెండింగ్ ఉండడంతో అధికార యంత్రాంగం అంతా ఆం దోళన పడుతున్నారు. మార్గదర్శకాలతో బదిలీ లు చేస్తే వాణిజ్య పన్నుల శాఖ ఆర్థిక పథంలో పయనిస్తుందని పలువురు పేర్కొంటున్నారు.

నాంపల్లి కోర్టులో బోనాల ఉత్సవాలు

సిటీ, కోర్టులు: నాంపల్లి కోర్టు ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఆషాఢ మాసాన్ని పురస్కరించు కొని ఆదివారం నాంపల్లి కోర్టులో న్యాయవాదులు బోనాల పండుగను భక్తిశ్ర ద్ధలతో వైభవంగా నిర్వహించారు. కోర్టు సమక్షంలో ఉన్న దుర్గ మ్మకు న్యాయవాదులు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకు న్నారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి కోర్టు బార్ అసోసియేషన్ అధ్య క్షుడు రాజావర్ధన్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ సీవీ శ్రీనాథ్, సీనియర్ న్యాయవాదులు రాజీరెడ్డి, జక్కుల లక్ష్మణ్, మామిడాల రమేశ్, గం పా వెంకటేశం, అమర్‌గుప్తా, ఈశ్వర్‌కుమార్, కవిత పాల్గొన్నారు.


అమ్మవారికి బోనాలు తీసుకెళ్తున్న న్యాయవాదులు

పుస్తకావిష్కరణ

గన్‌ఫౌండ్రీ: ప్రస్తుత సమాజానికి యువ రచ యిత, కవుల అవసరం ఎంతగానో ఉందని పలు వురు వక్తలు అభిప్రాయ పడ్డారు. తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృ తిక శాఖ సౌజన్యంతో యువ రచయిత నాగిళ్ల రమేష్ రచించిన 'నల్లకొడిసె వన్నెకాడు'పుస్తకావిష్కరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ కవి కె.శివారెడ్డి మాట్లాడుతూ..రచయిత తన రచనలతో మట్టి పరిమళ్లాన్ని వెదజల్లారని కొనియాడారు. జీవితం గురించి రాసిన కవిత్వం ప్రపంచ కవిత్వానికి తీసిపోదని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరి కృష్ణ, కవులు యాకూబ్, కె.కోటేశ్వర్‌రావు, జబ్బు వెంకటేష్, నాగిళ్ల సదానందం, పేర్ల రాము తదితరులు పాల్గొన్నారు.



కాలనీల అభివృద్ధికి కృషి చేస్తా

గోల్కొండ: కాలనీల అభి వృద్ధికి కృషి చేస్తానని షేక్ పేట్ కార్పొరేటర్ మహ్మద్ రాషేద్ ఫరాజు ద్దీన్ అన్నారు. టోలిచౌకి డిలక్స్ కాలనీ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ అసోసియేషన్ ఎన్నికలు ఆదివారం జరిగాయి. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై నూతనంగా ఎన్నికైన వారిని అభినందించారు. అధ్యక్షుడిగా కె.క్యూ. జునైది, ఉపాధ్యక్షులుగా ఎండీ ఉమర్ అలీ, మహ్మద్ హిదా యత్ అలీఖాన్, ప్రధాన కార్యదర్శిగా ఎండీ మునావర్‌హుస్సేన్, జాయింట్ సెక్రటరీలుగా గులామ్ హకీమ్, మసీఉద్దీన్ అన్సారీ, డాక్టర్ సయ్యద్ అలీ రజ్వీ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



20 నుంచి జర్నలిస్టుల క్రికెట్ లీగ్

గన్‌ఫౌండ్రీ: విధి నిర్వ హణలో నిత్యం ఒత్తి డితో ఉండే జర్నలి స్టుల కోసం క్రీడా పోటీలను నిర్వహిం చడం ఎంతో అభినందనీయమని బీసీసీఐ మాజీ చీఫ్ సెలక్టర్ ఎం ఎస్‌కే.ప్రసాద్ అన్నారు. ఆదివారం ఎల్బీస్టేడియంలో కేఎస్‌జీ జర్న లిస్టు ప్రీమియర్ లీగ్ ట్రోఫీ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రొఫెషనల్ పద్ధ తిలో జర్నలిస్టులు క్రికెట్ ఆడడంపై హర్షం వ్యక్తం చేశారు. ఏ క్రీడ లోనైనా యువ ఆటగాళ్లను వెలుగులోకి తీసుకురావాలంటే క్రీడా జర్నలిస్టులతోనే సాధ్యమని వారి కష్టాన్ని గుర్తించి గౌరవించా లన్నారు. స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి మాట్లాడుతూ..ఈ క్రీడా పోటీలు క్రీడల ఆవశ్యకతను తెలియజేస్తాయని ఈ పోటీ లకు ప్రభుత్వం తరఫున పూర్తి సహాయ సహకారాలు అంది స్తామని తెలిపారు. కేఎస్‌జీ సంస్థ చైర్మన్ అభిషేక్‌రెడ్డి మాట్లా డుతూ..వివిధ మీడియా సంస్థలకు చెందిన పది జట్లు ఈ పోటీల్లో పాల్గొంటాయని, ఈ నెల 20 నుంచి 25వ తేదీ వరకు ఈ మ్యాచ్‌లు జరుగుతాయని వెల్లడించారు. ఈ సమావేశంలో తృక్ష ఫుడ్స్ ఎండీ భరత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మొహర్రం ఏర్పాట్ల పరిశీలన

యాకుత్‌పురా: మొహర్రం సంతాప దినాలకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేయాలని మజ్లిస్ పార్టీ ఎమ్మెల్సీ మీర్జా రియజుల్ హసన్ అఫాంది, యాకుత్‌పురా, చార్మినార్ ఎమ్మెల్యేలు జాఫర్ హుస్సేన్ మేరాజ్, మీర్ జుల్ఫీకర్ అలీ అన్నారు. మొహర్రం సం తాప దినాలు, ఈనెల 17న పదవ మొహర్రం బీబీకా అలవా అలంలా ప్రధాన ఉరేగింపు సందర్భంగా వారు ఆదివారం యాకు త్‌పురా, షేక్ ఫయాజ్ కమాన్, బడాబజార్, గంగానగర్ నాలా, మాతాకీ కిడికి, ఎత్తేబర్‌చౌక్, అలీజాకోట్ల, పురానీహవేలీ, దారుషిఫా తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా పలు చోట్ల ఏర్పాటు చేసిన ప్రత్యేక తాగునీటి స్టాళ్లు, అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్నారు.